## స్వాతంత్ర్య సమరయోధులను.. స్మరించుకోవాలి : ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



**కర్నూలు విద్య, ఆగష్టు 15, ప్రభాతవార్త:** ఎందరో స్వాతంత్ర్య త్యాగధనుల ఫలితంగా మనం అనుభవిస్తున్న స్వేచ్ఛతో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 29వ డివిజన్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి 29వ డివిజన్ టిడిపి ఇంచార్జీ ఎస్‌కే శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్ టి శ్రీనివాసులు, బీసీ జాతీయ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె రామకృష్ణ, క్లస్టర్ కో కన్వీనర్ పుల్లయ్య గౌడ్, 30, 31వ డివిజన్ ఇంచార్జీలు రామకృష్ణ, శైలజా యాదవ్‌లు 29, 30, 31 డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో.. రాష్ట్రం..!

- స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి టీజీ భరత్
- పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా వేడుకలు
- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు











**కర్నూలు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా, ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోంది... రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న తలంపుతో ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు వేస్తున్నాం... అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలని నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఇందులో భాగంగా నేటి సాయంత్రం నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయణ సౌకర్యం కల్పిస్తూ, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నాం. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు రాష్ట్ర మంతా ప్రయాణించవచ్చు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ ను రూపొందించింది. అదే విధంగా జిల్లా, నియోజకవర్గ విజన్ ప్లాన్ లను రూపొందించుకుని, వాటిని అమలు చేసే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో జిల్లాలో సాధించిన అభివృద్ధి గురించి తెలియచేస్తున్నాను. పేదల ముఖంలో చిరునవ్వులు నింపాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు తదితర 11 రకాల పింఛన్లను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచడంతో పాటు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి పెంచిన మొత్తం రూ. 3 వేలను కలిపి మొత్తం రూ.7 వేలు అందించాం. వికలాంగుల పింఛను రూ.3 వేల నుండి రూ.6 వేల రూపాయలకు, పూర్తి అంగ వైకల్యం ఉన్నవారికి రూ.5 వేల నుండి రూ.15 వేలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు అయిన కిడ్నీ, లివర్, డయాలసిస్ తదితర రోగులకు రూ.5 వేల నుండి 10 వేల రూపాయలకు పెంచాం. ప్రతి నెలా ఒకటో తారీఖునే పెన్షన్లను అందిస్తు న్నాం. ఒకటో తారీఖున సెలవు వుంటే, ముందురోజు అందిస్తున్నాం. జిల్లాను పారిశ్రామిక ప్రగతి శరవేగంగా జరుగుతోంది. 9719 ఎకరాల్లో ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ లో భాగంగా పలు పరిశ్రమలు త్వరలో ఉత్పత్తిని ప్రారంభించనున్నాయి. మరి కొన్ని పరిశ్రమలు త్వరలో రానున్నాయి. రూ.2,938 కోట్ల పెట్టుబడితో జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ త్వరలో ప్రారంభం కానుంది.. రూ.285 కోట్లు పెట్టుబడితో సిగాచీ ఇండస్ట్రీస్, రూ.1,286 కోట్లు పెట్టుబడితో ప్యూర్ ఎనర్జీ, రూ.1,622 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ కంపెనీల ఏర్పాటుకు వేగంగా



• వివరాలు 2లో

### స్వాతంత్ర సమరయోధ కుటుంబ సభ్యులకు ఘన సన్మానం





79వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధ వారసులకు ఘన సన్మానం చేస్తూ వారు చేసిన త్యాగాలను తలుచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి వర్యులు టి.జి.భరత్ వ్యాఖ్యానించారు. జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా వందనం అనంతరం స్వాతంత్రంలో పాలు పంచుకున్న సమరయోధుల వారసులను రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్...

• వివరాలు 2లో

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, దిన్నెదేవరపాడు, కెజిబివి, కృష్ణగిరి, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా దేశ భక్తి గీతాలు, జానపద గేయాలకు ప్రదర్శనలు నిర్వహించారు. ప్రదర్శన నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులకు మంత్రివర్యులు, కలెక్టర్, ఎస్పీ వారి చేతులమీదుగా...

• వివరాలు 2లో

## ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని.. సద్వినియోగం చేసుకోవాలి

**: కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి టి.జి భరత్**

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :** ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్.యం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ 9వ నంబర్ ప్లాట్ ఫాం వద్ద బస్సుకు పూజ చేసి టెంకాయకొట్టి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జీరో ఫేర్ టికెట్‌ను మహిళలకు అందజేశారు. బస్టాండు నుండి కలెక్టరేట్ వరకు, అక్కడి నుండి తిరిగి మళ్లీ బస్టాండు వరకు బస్సులోనే ప్రయాణించారు. అంతకుముందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినప్పటికీ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ముందునుండీ చెప్పిన విధంగా ఆగస్టు 15వ తేదీనాడే ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయొచ్చన్నారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ఉచితంగా సందర్శించవచ్చన్నారు. దీంతో పాటు ఉద్యోగాలు, ఇతర వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా ఇతర ప్రాంతాలకు ఉచితంగా వెళ్లి అధ్యయనం చేయొచ్చన్నారు. వీటన్నింటినీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా డెవలప్ చేసేందుకు కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ దేశంలోని పారిశ్రామికవేత్తలు ఏపీ అంటేనే భయపడిపోయే పరిస్థితి తెచ్చారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ సింగపూర్ పర్యటన ద్వారా మళ్లీ ఏపీకి సహకరించేలా కృషి చేశామన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఇష్టానుసారంగా మాట్లాడటం ఇకనైనా మానుకోవాలని టి.జి భరత్ హితవు పలికారు. లేదంటే భవిష్యత్తులో ఇంతకంటే దారుణంగా పడిపోయే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సీఎం చంద్రబాబు వయస్సును ఉద్దేశించి మాట్లాడటం బాధాకరమన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇందుకోసం మొత్తం 270 బస్సులు కేటాయించినట్లు చెప్పారు.



# స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**– రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణం**



**నంద్యాల టెక్కె, 15 ఆగస్టు, ప్రభాతవార్త:** ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంను సీడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ ధర్మవరం సుబ్బారెడ్డి, జిల్లా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డీ.ఫిరోజ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి నంద్యాల నుండి బనగానపల్లెకు వెళ్లే బస్సు సర్వీస్‌ను మంత్రి జనార్ధన్‌రెడ్డి ప్రారంభించి మహిళలకు ఉచిత ఫ్రీ ఫేర్ టికెట్‌ను అందించారు. మహిళల ఆర్థిక పరిస్థితులు, స్త్రీ శక్తి పథకం మహిళలకు ఏమేర ఉపయోగకరమేనే విషయాలు మహిళలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా నేడు మహిళలకు ఉచిత బస్సు పథకంను ప్రారంభించడం జరిగిందన్నారు. తొలుత ఉచిత బస్సు ప్రయాణం జిల్లా వరకే పరిమితం చేయాలని ఆలోచించినప్పటికి మహిళకు ఎక్కువ ప్రయోజనం చేకూర్చాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించారని ఇందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకార్యం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల చిరు వ్యాపారులకు, ఉద్యోగులకు, దూర ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థినిలకు ఈపథకం ద్వారా ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందన్నారు. ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకంలో మహిళలకు 5రకాల బస్సుల్లో పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. బస్సుల్లో ఏదైనా గుర్తింపు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఐడీ కార్డుతో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుండి ఎక్కడికైనా మహిళలు ఉచితంగా బస్స ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో డిపో ఆసిస్టెంట్ మేనేజర్ కిశోర్, ఆర్టీసీ సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ.. వేడుకలు

**- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలాలే నేటి స్వేచ్ఛా వాయువులు**







**నంద్యాల టెక్కె, 15 ఆగస్టు, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ. జనార్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జేసీ విష్ణుచరణ్‌తో కలిసి మంత్రి జనార్ధన రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎందరో అమర వీరుల త్యాగాలతోనే నేడు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మన రాయలసీమలో పుట్టి పెరిగి ఎందరో మహనీయులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రాణాల ర్పించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో నంద్యాల జిల్లాలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో కూడి సుపరిపాలన అందిస్తోందని ప్రజల జీవన విధానాన్ని మార్చ డానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ దేశభక్తి స్ఫూర్తితో స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, లక్ష్యాలను స్వీకరించి వారి స్ఫూర్తిని అనుసరించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సాధించడం కోసం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, శ్రమలను మరువలేమని వారి త్యాగాలను భావితరాలకు స్ఫూర్తి దాయకం కావాలన్నారు. ఈసందర్భంగా వివిధప్రభుత్వ శాఖలు నిర్వహించిన శకటాలుఆహుతులను అలరించాయి. ఉత్తమ ప్రగతి శకటాల ప్రదర్శనలో ఉద్యానవన మరియు సూక్ష్మనీటి సాగు శాఖకు ప్రథమ, నంద్యాల పురపాలక సంఘం వారికి ద్వితీయ, నంద్యాల జిల్లా పోలీసు శాఖ శక్తి టీంకు తృతీయ బహుమతి ప్రదానం చేశారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, అవార్డులను మంత్రి జనార్ధన్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు అందజేశారు.

## మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట..

**– కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి**



**ఆలూరు, ఆగస్టు15, ప్రభాతవార్త;** మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బుజ్జమ్మ, రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం జ్యోతి, బీజేపీ నాయకులు వెంకటరాముడు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు అమలు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేసి రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించేలా పథకాన్ని అమలు చేసిందన్నారు. ప్రతి మహిళ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటీ కో ఆర్డినేటర్ రంజిత్, స్పెషల్ ఆఫీసర్ చిరంజీవి, ఆర్టీసీ మేనేజర్, ఎంపీడీఓ, ఆయాశాఖల అధికారులు, ఆయా మండలాల టీడీపీ మండల కన్వీనర్‌లు అశోక్, సర్పంచులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని.. ఘోర రోడ్డు ప్రమాదం

**– ముగ్గురు మృతి, 15 మందికి తీవ్రగాయాలు**



**ఆళ్లగడ్డ, ఆగష్టు 15, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ జాతీయ రహదారిపై అల్ఫా కళాశాల సమీపంలో శుక్రవారం తెల్లవారు జామున రెండు ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఢీకొని ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే ఆళ్లగడ్డ డీఎస్పీ కె ప్రమోద్, ఆళ్లగడ్డ గ్రామీణ సిఐ మురళీధర్‌రెడ్డి, ఆళ్లగడ్డ గ్రామీణ ఎస్ఐ వరప్రసాద్, ఉయ్యాలవాడ ఎస్ఐ రామిరెడ్డిలు సిబ్బందితో హుటాహుటిన ప్రమాదం జరిగినప్రాంతానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని ఆళ్లగడ్డ, నంద్యాల, కర్నూలు అంబులెన్స్‌ల ద్వారా ప్రభుత్వాసుపత్రులకు తరలించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా రోడ్డు క్లియర్ చేశారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వారికి, మరణించిన వారి బంధువులకు సమాచారం అందించారు. కూన రాజు (25), అనకాపల్లె బత్తుల వెంకటసాయి (22) రాజమండ్రి, అనంత గౌతమ్ (23) హైదరాబాద్ మృతిచెందగా తీవ్రగాయాలతో ఉన్నవారు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. 27 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు.



# వెల్దుర్తి మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవవేడుకలు..

**– వాడ వాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..**

**వెల్దుర్తి, ఆగస్టు15, ప్రభాతవార్త :**
వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం అనంతరం తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, డిటి గురుస్వామిరెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ఎంపిడిఓ సుహాసినమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్, ఏఓ లలిత, వెల్దుర్తి సిఐ కార్యాలయంలో సిఐ మధుసూధన్‌రావు, వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జి.అశోక్, వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ఉపసర్పంచ్ శ్వేతనాగేంద్ర, గ్రామ పంచాయతీకార్యదర్శి లక్ష్మీనాథ్‌లతో కలిసి, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఓ అక్బర్‌బాష, సిహెచ్‌సిలో సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి, వైద్యులు, ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ ఇందిర, రమేష్, డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న, కెజిబివిలో ఎస్ఓ షాకీరాబేగం, జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్సమ్మ, పశువైద్యశాలలో డాక్టర్ శాంతలత, బాలుర, బాలికల పాఠశాలల్లో విద్యాకమిటీ ఛైర్మెన్‌లు చిన్న, రాజేష్, ఎస్సీ బాలుర హాస్టల్‌లో వార్డెన్ ఉస్మాన్‌బాష జడ్పీటిసి దాదిపోగు సుంకన్నతో కలిసి, బిసి బాలికల వసతిగృహ వార్డెన్ గిరిజ, శ్రీ విద్యానికేతన్, శారద, శర్మాస్ యుపి, సత్యసాయి, పద్మవిద్యవికాస్, అమరావతి పాఠశాలల్లో నిర్వాహకులు రమణాచలం, హరినాథ్, జలప్రతాప్, కాత్యాయిని, రంగమణి మేడంలు, ఉపాధ్యాయులు శిల్ప, దుర్గ, కరస్పాండెంట్ రమణయాదవ్, హెచ్‌ఎం గఫూర్, కరస్పాండెంట్‌లు బడేసా, రాము జాతీయజెండాను ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయజెండాను ఎగురవేసి, సెల్యూట్ చేసి దేశభక్తివీరులను స్మరించుకున్నారు. దేశభక్తివీరుల అడుగుజాడల్లో అందరు నడవాలని వారు సందేశం ఇచ్చారు. అనంతరం మిఠాయిలను పంచి పెట్టారు. అన్ని పాఠశాలల విద్యార్థులు పట్టణ పురవీధుల్లో దేశభక్తి వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్‌లో ఉన్న తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి సెల్యూట్ చేశారు. ముందుగా వారంతా గాంధీజీ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వందేమాతరం ప్రారంభించి జనగణమణ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, విద్యాకమిటీ ఛైర్మెన్‌లు, గ్రామపెద్దలు, సచివాలయం ఉద్యోగులు, వార్డు సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**ఆస్పరి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కారించుకొని మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్తానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుంకర ఉమాదేవి, జడ్పీటిసి దొరబాబు, పోలీసు స్టేషన్‌లో సి.ఐ.ఏ.గంగాధర్, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏఎంసీ ఛైర్మన్ తాయన్న, వైద్యశాలలో డిప్యూటి డిఎంహెచ్‌వో రఘురామిరెడ్డి, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో నరేంద్రకుమార్, సొసైటి కార్యాలయంలో సిబ్బంది, సచివాలయం, వసతి గృహాలలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు,

# మహానుభావుల త్యాగ ఫలితమే దేశానికి స్వతంత్రం..!



**పెద్దకడబూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని దేశ నాయకుల సేవలు ఎప్పటికి మర్చిపోలేని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఎంపీపీ శ్రీవిద్య వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిలు అన్నారు శుక్రవారం మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీల కార్యాలయాలు స్వచ్ఛంద సంస్థల కార్యాల యాలపై 79వ స్వాతంత్ర వేడుకల సందర్భంగా మువ్వెన్నాల జెండా రెపరెపలాడింది స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన స్వాతంత్ర్య యోధుల సేవలను కొనియాడారు పాఠశాలలో జరిగిన వేడుకల్లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీపీ శ్రీవిద్య జడ్పిటిసి సభ్యులు రాజేశ్వరి జిల్లా పరిషత్ పాఠశాల నందు టిడిపి నేత రమాకాంత్ రెడ్డి విద్య కమిటీ ఛైర్మన్ స్వామి రాజ్ ,తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ గీతప్రియదర్శిని పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ నిరంజన్ రెడ్డి మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపల్ ఆర్పి రాఘవేంద్ర బసలదొడ్డి పాఠశాల నందు మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, దొడ్డి మేకల సచివాలయం నందు సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి చిన్నతుంబలం సొసైటీ నందు సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో పాఠశాలు సచివాలయం నందు ఆయా గ్రామాల సర్పంచులు పాఠశాల ప్రధాన ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. టిడిపి వైసిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సచివాల సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త సతీమణి మృతి

**కొలిమిగుండ్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని టిడిపి కార్యకర్త ఓబులేసు (బొట్టుస్వామి) సతీమణి కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో పోరాడి శుక్రవారం మృతి చెందారు. మృతిచెందిన విషయాన్ని మండల టిడిపి అధ్యక్షులు తెలుసుకొని కార్యకర్త సతీమణి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మండల ప్రచార కార్యదర్శి శివ రామిరెడ్డి, తోట శివారెడ్డి, చెక్కా వెంకటరాముడు, నిమ్మకాయల దస్తగిరి, డి చిన్నబాబయ్య పాల్గొన్నారు.

# పంచాయితీ అబివృద్ధికి అందరు సహకరించాలి..



**కోవెలకుంట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంలోని మేజరు పంచాయితీ అయిన కోవెలకుంట్ల అబివృద్దికి అందరూ సహకరించాలని సర్పంచు మెట్ల సరళ కోరారు. శుక్రవారము 79వ జాతీయ జెండా అవిష్కరణ అనంతరము ఈఓ ప్రకాష్‌నాయుడు అద్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్బముగా సభలో గ్రామాబివృద్దికి సంబందించిన పలు కార్యక్రమాలు గురించి రాబోవు కాలంలో గ్రామంలో ఏమి పనులు చేపట్టాలనే దానిపై చర్చ జరిగింది. అనంతరము సభకు హాజరైన అందరికి సర్పంచు కృతజ్ఞతలు చెప్పారు.

# నేను పోలీసు ఆఫీసర్ అవుతా.. చిన్నారి సందడి

**నందికొట్కూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



స్తానిక రెవెన్యూ కార్యాలయం వద్ద జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఓ చిన్నారి పోలీసు డ్రస్సులో పాల్గొని సందడి చేసింది. జెండా విష్కరణలో పాల్గొన్న చిన్నారిని పలువురు పలుకరించగా నేను కూడా బాగా చదివి పెద్ద పోలీసు ఆఫీసర్‌ను అవుతానని జెండాకు షెల్యూట్ చేసింది.

# తుగ్గలి తహాసిల్దార్‌కు, రాతన విఆర్వోకు ఉత్తమ సేవా అవార్డు



**తుగ్గలి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండల తహాసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రవి, రాతన రెవెన్యూ ఆఫీసర్‌గా పని చేస్తున్న నాగేంద్రలకు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సంధర్భంగా మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. మండంలో తహాసిల్దార్‌గా ఆయన చేస్తున్న సేవలకుగాను ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు వరించింది. రాతన గ్రామ రెవెన్యూ అధికారిగా ఉత్తమ సేవలు అంధించినందుకు ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు అందుకున్నారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు అభినంధనలు తెలిపారు.

# అభివృద్ధి పథంలో.. రాష్ట్రం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అడుగులు పడుతున్నాయి. అలాగే రూ.7,000 కోట్లు పెట్టుబడితో డ్రోన్ కార్పొరేషన్, రూ.7,000 కోట్ల పెట్టుబడితో అగస్త్య సోలార్, రూ.1,000 కోట్లు పెట్టుబడితో ఈమొబిలిటీ బ్యాటరీ కంపెనీ, రూ.1,057.92 కోట్లు పెట్టుబడితో సెన్స్‌రెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, రూ.1,500 కోట్లు పెట్టుబడితో సిగాచి ఇండ స్ట్రీ కంపెనీలు త్వరలో ఏర్పాటు కానున్నాయి. పై కంపెనీల ద్వారా కర్నూలు జిల్లా గణనీయమైన అభివృద్ధి సాధించనుంది. తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో రూ.320 కోట్లతో ఏర్పాటు చేసిన జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమ ద్వారా 1630 మందికి ఉపాధి లభించనుంది. పత్తికొండ మండలం కోతిరాళ్ల పంచాయితీలో రూ.11 కోట్లతో టమోటో ప్రాసెసింగ్ యూనిట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా చేసేందుకు రూ.428 కోట్లతో పైప్ లైన్ నిర్మాణం జరుగుతోంది. ఇందుకు సంబంధించి 79 శాతం పనులు పూర్తి అయ్యాయి. అలాగే 60 కి.మీ పొడవుతో దూపాడు బేతంచర్ల రైల్వే లైన్ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ ప్రాజెక్ట్ రైల్వే శాఖలో డీపీఆర్ ఆమోదం పొంది, టెండర్ దశలో ఉంది. కర్నూలు ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కూడ చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవలే కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులను కూడ ప్రారంభించాం. వీటితో పాటు జిల్లాలో పలు సోలార్, విండ్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నాం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గ్రీన్ కో కంపెనీ ఆధ్వర్యంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడితో 1680 మెగావాట్ ల సామర్ధంతో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటు అవుతోంది. వచ్చే నవంబర్ లోగా ఈ ప్రాజెక్టు పూర్తయి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించనుంది. ఈ కంపెనీ ద్వారా దాదాపు 18 వేల మందికి ఉపాధి లభించనుంది. టాటా పవర్ కంపెనీ ద్వారా హోసూర్, పెద్దహుల్తి గ్రామాల్లో 300 మెగావాట్ల సామర్థంతో సోలార్ పవర్ ప్రాజెక్ట్, కోడుమూరు, సి.బెళగల్, గూడూరు ప్రాంతాల్లో 315 మెగా వాట్ల పవన్ విద్యుత్ ప్రాజెక్టు, ఆలూరు, హోళగుంద ప్రాంతాల్లో 640 మెగా వాట్ల సామర్థంతో మరో పవన విద్యుత్ ప్రాజెక్టు, ఉమ్మడి కర్నూలు జిల్లాలో 900 మెగా వాట్ల సామర్థంతో రెండు పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో గౌ. ముఖ్యమంత్రి పి4 విధానానికి శ్రీకారం చుట్టారు. ఆర్థిక అసమానతలు లేని, పేదరికం లేని సమాజాన్ని తీర్చి దిద్దాలన్నది ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యం.. సమాజంలో ఆర్థికంగా ఉన్న స్థితిలో ఉన్న 10 శాతం మంది అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ఈ కార్యక్రమం లక్ష్యం. అందులో భాగంగానే బంగారు కుటుంబం మార్గదర్శి కాన్సెప్ట్ తో ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. పేదలకు అండగా నిలబడే వారిని మార్గదర్శి గాను, పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పేర్కొనడం జరుగుతోంది.. జిల్లాలో మొత్తం 60 వేల 20 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగింది. ఆగస్టు 15 నాటికి ఇందులో 50 వేల 701 బంగారు కుటుంబాలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు లక్ష్యానికి మించి 54 వేల 52 మందిని దత్తత తీసుకోవడం జరిగిందని మంత్రి టీజీ భరత్ వివరించారు. స్వాతంత్ర సమరయోధ కుటుంబ సభ్యులకు ఘన సన్మానం చేశారు. సన్మానం పొందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యుల వివరాలు:1. గుర్రం జైపాల్ రెడ్డి, తండ్రి.. గుర్రం వెంకట్ రెడ్డి, కెవిఆర్ గార్డెన్, కర్నూలు... 2. ఉమాదేవి, భర్త.. సర్దార్ బుచ్చి బాబు, నాగప్ప వీధి, కర్నూలు 3. ఎం.సి.ఎంకమ్మ, భర్త... ఎం.సి.శుభకర్, చిన్నా మార్కెట్, కర్నూలు... 4. ఎస్.డి.నరేంద్ర ప్రసాద్, తండ్రి.. ఎస్.డి.నారాయణ రావు, కర్నూలు టౌన్.. 5. ఎల్.సరోజమ్మ, భర్త.. ఎల్.సంజీవ రెడ్డి, కర్నూలు.. 6. డి.రాధాకృష్ణ మూర్తి, తండ్రి.. డి.చెన్నయ్య, బాలాజీ నగర్, కర్నూలు.. 7. ఎస్.ఐ.భాష బియబాని, తండ్రి..ఎస్ఎంకే.బియాని, జర్నలిస్ట్ కాలనీ, కర్నూలు... 8. కల్నల్ ఐఎస్.సయాద్, శిల్పా సింగపూర్ టౌన్ షిప్, కర్నూలు.. 9. కే .చంద్రకాంత్, ఎ/స్.తుక్కోజి రావు, బండిమెట్ల, కర్నూలు.. వీరిని రాష్ట్ర మంత్రి వర్యులు టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ దుశాలువ మరియు పూలమాలతో సన్మానించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు : ప్రోత్సాహక బహుమతులను అందజేశారు..**

మంత్రి భరత్ ప్రత్యేకంగా ప్రకటించిన క్యాష్ ప్రైజ్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు వారికి మొదటి ప్రైజ్ కింద 25 వేల రూపాయలు, కెజీబివి, కృష్ణగిరి కి రెండవ ప్రైజ్ కింద 20 వేల రూపాయలు, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి 3 వ ప్రైజ్ కింద 15 వేల రూపాయలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడు కి 4 వ ప్రైజ్ కింద 10 వేల రూపాయల చెక్కును విద్యార్థిని, విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి మంత్రి, కలెక్టర్, ఎస్పీ వారి చేతులమీదుగా అందజేశారు.

# మహానుభావుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**




ఎందరో మహానుభావుల త్యాగఫలమే మనకు లభించిన స్వాతంత్రం అని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీసీ రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, విదిది చీఫ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు బీసీ రాజారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం బీసీ రాజారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ, భారతదేశం ఒకప్పుడు అఖండమైనదన్నారు. మనలో మనకే ఐకమత్యం లేకపోవడం వల్ల మొగల్ చక్రవర్తులు 400 సంవత్సరాలు , బ్రిటిష్ పాలకులు 200 సంవత్సరాల పాటు భారతదేశాన్ని పాలించారని గుర్తు చేశారు. బ్రిటిష్ సైన్యం కేవలం వేలల్లో ఉన్న కోట్ల జనాభా ఉన్న భారతీయులు ఎదిరించలేక బానిసలుగా ఉండేవారన్నారు. భారతీయులను క్రూరంగా హింసించడంతోపాటు మహిళల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతూ మన దేశ సంపదను కొల్లగొట్టుకుపోయారన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ , రాజ్ గురు, శుకదేవ్ , అల్లూరి సీతారామరాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి , వడ్డే ఓబన్న , సర్దార్ వల్లభాయ్ పటేల్ , మహాత్మా గాంధీ లాంటి ఎంతో మంది మహానుభావులు అహర్నిశలు పోరాటం చేస్తూ అసువులు బాసారన్నారు. పంజాబ్ లోని అమృత్ సర్ దేవాలయం నందు స్వాతంత్ర్య సమరయోధులు సమావేశం కాగా విషయం తెలుసుకున్న నాటి బ్రిటిష్ పాలకులు నిర్దాక్షణ్యంగా వందలాదిమందిని కాల్చిపారేశారన్నారు. ఆ తుపాకీ గుండ్ల గుర్తులు నేటికీ మనకు కనిపిస్తూనే ఉన్నాయన్నారు. అలాంటి ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాలు, త్యాగాల కారణంగా 1947లో మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు. వారి వల్లే మనందరం నేటి సమాజంలో స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ తలెత్తుకొని జీవిస్తున్నామన్నారు. అలాంటి మహానుభావులను నిత్యం స్మరించుకోవాలన్నారు. మన జాతీయ జెండాను దైవంగా భావించి అందరూ గౌరవించాలన్నారు. అనంతరం విద్యార్థిని , విద్యార్థులు పట్టణంలో పెట్రోల్ బంకు , ఆస్థానం రోడ్డు , పాత పోలీస్ స్టేషన్ , పొట్టి శ్రీరాములు సర్కిల్ , కూరగాయల మార్కెట్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బీసీ రాజారెడ్డి పాల్గొని విద్యార్థిని,విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# స్వాతంత్ర్య దినోత్సవంలో కమిటీ ఛైర్మన్ గోల్కొండ అజ్మత్ బీ జెండా ఆవిష్కర..

**: రైతు సంక్షేమం, దేశాభివృద్ధి – మన అందరి బాధ్యత**

**కర్నూలు అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కర్నూలు వ్యవసాయ మార్కెట్ లో కొత్తగా ఎంపికైన కమిటీ ఛైర్మన్ గోల్కొండ అజ్మత్ బీ భర్త గోల్కొండ అబ్దుల్ హమీద్ మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఆర్ జయలక్ష్మి తో కలిసి ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ "మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదు. రైతు, కూలీ, విద్యార్థి, యువకులు – ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలి. వ్యవసాయం దేశ ఆర్థిక బలం, రైతుల శ్రమే మన ఆహార భద్రతకు ఆధారం రైతు సంక్షేమం, మార్కెట్ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తాను" అని అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సెక్రటరీ ఆర్. జయలక్ష్మి మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన అజ్మత్ బి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. అలాగే వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి నూతనంగా ఏర్పడిన కమిటీ మెంబర్లకు, ఉద్యోగస్తులకు, సెక్యూరిటీ సిబ్బందికి, హమాలీలకు, కమిషన్ ఏజెంట్లకు, రైతులకు, ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి, అసిస్టెంట్ సెక్రటరీ, వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు, కమిటీ మెంబర్స్, సెక్యూరిటీ, రైతులు, ప్రజలు, పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**హోళగుంద, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్ని నెరవేరుస్తుందని టీడీపీ కన్వీనర్ వీరన్న గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు పంపాపతి, ఎర్రి స్వామి, డి ఎస్ బాషా, అబ్దుల్ సుభాన్, సి.బి.ఎన్.ఆర్మీ మోయిన్, కూటమి నాయకులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసిన సందర్భంగా స్థానిక బస్టాండు నందు ఆర్టిసి బస్సు కు పూజలు నిర్వహించి, మహిళలకు స్వీట్లు పంచారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించిందని, అధికారం చేపట్టగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని అన్నారు. శుక్రవారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పథకం అమలు చేస్తుందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఐదు సంవత్సరాలు కాలయాపన చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. టిడిపి నాయకులు పంపాపతీ, ఈరప్ప, దిడ్డి వెంకటేష్, అబ్దుల్ రహిమాన్, సుబాన్, బిజెపి జనసేన నాయకులు ప్రసాద్, అశోక్, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తి తో పనిచేసిన మేప్మా సిబ్బందికి ప్రశంసా పత్రాల ప్రదానం



**కర్నూలు అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ యూపీఏ విభాగం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలలో స్ఫూర్తి తో పనిచేసిన మేప్మా సిబ్బందికి కమిషనర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. పట్టణ మిషన్ సమన్వయకర్త హోదాలో పి. విజయభారతి, కో ఆర్డినేటర్ హోదాలో పి. అరునమ్మ తమ నిబద్ధతతో, సమయపాలనతో మేప్మా కార్యక్రమాల్లో విశేష ఫలితాలు సాధించినందుకు వారికి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. రిసోర్స్ పర్సన్స్ హోదాలో దండు ఉమాదేవి, పి. సుజాత, బి. జయలక్ష్మి, పి. రసూల్ బీ, ఎ. రేణుక, టి. నర్మల, ఎం. శకుంతల, కె. లక్ష్మీదేవి, ఎ. సంగీత, ఎస్. శాలూ బీ, జి. మాధవి, కె. నందిని, బి. అరుణ, పి. రుద్రమ్మ, పి. పర్వీన్, ఎం. రాణి – వీరందరూ మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహం వంటి, సాసా నూతన సంఘాల సమూహం ఏర్పాటు రంగాల్లో కీలక పాత్ర పోషించారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**మంత్రాలయం, ఆగస్టు15, ప్రభాతవార్త;** మంత్రాలయం సింగిల్ విండో కార్యాలయం, మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, మంత్రాలయం సొసైటి ఛైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి ఎగుర వేశారు. వారు మాట్ల డుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించారన్నారు. వారి పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి రైతుకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, వరదరాజులు, మాధవరం ఎంపీటీసీ కురువ ఈరన్న, మంత్రాలయం ఎంపీటీసీ వెంకటేశులు, మంచాల సొసైటీ డైరెక్టర్ డీసీ తిమ్మప్ప, పవన్, ఆర్.కె.రఘు, కంసుల నరసన్న, ఎస్ఎం ఛైర్మన్ నరసింహులు, దాస్, ఉరుకుంద, భీమన్న, సొసైటీ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం..

**: విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి**



**హోళగుంద, ఆగస్టు 15, ప్రభాతవార్త:** విద్యార్థులు స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్ బి అబ్దుల్ రెహమాన్ కోగిలతోట జాకీర్ అన్నారు. స్థానిక ఆయేషా మదరసా, జూనియర్ కళాశాలలో, సచివాలయం 4 లో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయేషా మదరసా లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సిబిఎన్ ఆర్మీ మోయిన్ బి అబ్దుల్ రెహమాన్ కోగిలతోట జాకీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేసి జెండా వందనం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. అలాంటి స్వాతంత్ర సమరయోధుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశభక్తితో మెలగాలని అన్నారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఉన్న మదరసా విద్యార్థులను ఆయన అభినందించారు. సిబిఎన్ ఆర్మీ మోయిన్, టీడీపీ నాయకులు అబ్దుల్ రహిమాన్, కరీం సాబ్, కుబేర్, జాకీర్, ఇనాయతుల్ల, మోలానా షాకీర్ మదరసా విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాల 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రి ఆభరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆసుపత్రి లో జాతీయ జెండాను ఎగురవేసి ఆసుపత్రి సిబ్బందితో జాతీయ వందనం స్వీకరించి అనంతరం వైద్య సిబ్బంది మరియు ఇతర సిబ్బంది ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసుపత్రి లోని వైద్య అధ్యాపకులు మరియు ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలతో బహూకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా. శ్రీరాములు, డా.వెంకటరమణ, , డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్ మరియు ఆసుపత్రి ఏడి, మల్లేశ్వరమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, శ్రీమతి సావిత్రిబాయి, మరియు నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొలిమిగుండ్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్‌రెడ్డి అవిష్కరించారు. కోటపాడు శివరామిరెడ్డి, శివారెడ్డి, చెక్కా వెంకటరాముడు తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించారు. ఈకారయక్రమంలో స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. ఎంపీడివో కార్యాలయంలో ఎంపీడిఓ శివప్రసాద్‌రెడ్డి జెండాను అవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

# సీనియర్ స్వర్ణకారులకు సన్మానం



**చాగలమర్రి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** సీనియర్ స్వర్ణకారులను మండల స్వర్ణకారుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు డి.గౌస్‌బాష, ప్రధానకార్యదర్శి ఎస్.గౌస్, కె.అబ్దుల్లా, పప్పిగౌస్ల ఆధ్వర్యంలో సీనియర్ స్వర్ణకారులు మదర్‌సా, మహబుబ్‌పీరా, అబ్దుల్‌రసూల్, అహమ్మద్‌గౌస్, ముల్లాబకాష్, గోరేబాయ్, కరీం, సాధక్‌వలి, అమీర్‌బాష, షరీఫ్, అబ్దుల్‌కాశీంలకు పూలమాలలువేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా సీనియర్ స్వర్ణకారులను గౌరవించి సన్మానించామన్నారు. వారి కృషి వల్లే తామంతా బంగారుపని నేర్చుకోగలిగామన్నారు. మండలంలో 350మందికి పైగా స్వర్ణకారులు పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో తెలంగాణ సీఎం సోదరుడు



**మహానంది, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మహానందీశ్వరుని సన్నిధిలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఇన్‌సె ్పక్టర్ మల్లయ్య స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి అభిషేకం, అమ్మవారి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు నాగేంద్రశర్మ, హనుమంతు శర్మ వేదమంత్రోచ్చరణల మధ్య కండువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈయన వెంట ఉప ప్రధాన అర్చకులు పొమ్మతి శంకరయ్య, అర్చకులు రాములు, పొమ్మతి సుబ్బయ్య జనార్ధన్, కానిస్టేబుల్ చంద్రశేఖర్, శేషన్న, రవి పాల్గొన్నారు.

# ఎంపీడీవో ప్రభావతి, ఖాదర్ భాష , లైన్ మెన్ కు ఉత్తమ సేవా అవార్డులు



**పెద్దకడబూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా పెద్దకడబూరు మండల ఎంపీడీవో ప్రభావతికి , ఎన్ఆర్ఈజీఎస్ జేఈ ఖాదర్ భాష పెద్దకడబూరు లైన్ మెన్ బొగ్గుల సురేష్ కు ఉత్తమ సేవా అవార్డులు వరించాయి శుక్రవారం కర్నూల్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా ఉత్తమ సేవా వార్డులు అందుకున్నారు తమ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తమకు ఉత్తమ సేవా వార్డులు ఇవ్వడం పట్ల తమపై మరింత బాధ్యత పెంచిందన్నారు ఎంపీడీవో కార్యాలయంలో ఇద్దరికి ఉత్తమ సేవా వార్డులు రావడం పట్ల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది , ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీవో ప్రభావతికి ఎన్ఆర్ఈజీఎస్ జేఈ ఖాదర్ బాషా కు విద్యుత్ శాఖ సిబ్బంది సురేష్ కు అభినందనలు తెలిపారు

# ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవేడుకలు..!



**పగిడ్యాల, ఆగస్టు 15,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవం పురష్కరిచుకుని శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీమతి సుమిత్రమ్మ ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిలుగా జెడ్పీటిసి పుల్యాల దివ్య హాజరయ్యారు. ఎంపిపి మండ్ల మల్లేశ్వరి జాతీయ పతాకాన్ని అవిష్కరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అమరవీరుల, స్వతత్ర్యసమరయోధుల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15వతేదీన వచ్చిందన్నారు. అమరవీరుల సమరయోదుల స్పూర్తితో సమాజఅభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి అన్నారు. మండల ఉపాధ్యక్షురాలు పల్ల అరుణమ్మ, డిప్యూటీ ఎంపిడిఒ అబ్దుద్ రహీం,సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న తదితరులు పాల్గొన్నారు. మండల విధ్యాశాఖాది కార్యాలయంలో ఎంఈఒ మురళీమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యాక్రమంలో జెడ్పీటిసి పులా ్యల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న జాతీయ పతాకం ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీలా ్దర్ యం.శివరాముడు జాతీయపతాకం ఎగురవేశారు. ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐ సుబ్బారావు జాతీయ పతాకం ఎగురవేశారు. పగిడ్యాల గ్రామ సచివాలయం -1, సచివాలయం -2లో లో సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న జాతీయ పతాకం ఎరుగురవేశారు. అదేవిధంగా వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నిర్మల, ఉపాధ్యక్షురాలు నర్సమ్మ జాతీయ పతాకం ఎగురవేశారు. కస్తూర్బా విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఉష జాతీయ పతాకం ఎగురవేశారు. స్థానిక జెడ్పీపాఠశాలలో హెచ్ఎం మధుసూధనరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, పాఠశాల పేరెన్స్‌కమిటీ ఛైర్మెన్ అకిరాపల్ల నాగరత్నం జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, సింగిల్ విండో ఛైర్మెన్ బొగ్గల దామోదరరెడ్డి, టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, భూషిరెడ్డి, గ్రామపెద్దలు రాయపు వెంకట్రామిరెడ్డి ,శివానంద భారతీస్వామిజీ పాల్గొన్నారు. పాఠశాలలో 10వ తరగతిలో ప్రథమ,ద్వితీ శ్రేణిలోఉత్తీర్ణులైన విద్యార్థులకు, అదేవిధంగా 7,8,9 తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహకబహుమతులను శ్రీశివానందభారతీ స్వామిజీ అందజేశారు. 2025-26 విద్యాసంవత్సరంలో 10వతరగతిలో అత్యదిక మార్కులతో ఉత్తీరుణలైన విద్యార్థులకు రూ. 50000లు నగదు బహుమతి అందజేస్తామనీ టిడిపి నాయకులు ఒగిలి శ్రీనివాసులు హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. ఇటీవల సింగిల్ విండో ఛైర్మెన్‌గా ఎంపికైన బొగ్గల దామోదరెడ్డిని హెచ్ఎం మధుసూధనరావు,తోకల పీతాంబరెడ్డి అధ్వర్యంలో దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. వివిధపోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు హెచ్ఎం మధుసూధనరావు జెడ్పీటిసి, సర్పంచ్ మాజీ జెడ్పీటిసిల చేతులమీదుగా బహుమతులను అందజేశారు. మోడల్‌స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల పేరెన్ ్సకమిటీ ఛైర్మెన్ నరి ్సహులు జాతీయ జెండా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ బొగ్గల దామోదరెడ్డి, టిడిపి నాయకులు ఒగిలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఎపి సాంఘీక సంక్షేమబాలుర వసతి గృహంలో హెచ్‌డబూ ్ల్యఓ విజయబాబు, ప్రాథమిక అరోగ్యకేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ అనిల్ కుమార్ జాతీయపతాకం ఎగురవేశారు. ప్రాతకోట సచివాలయంలో సర్పంచ్ పిట్టల శేషమ్మ జాతీయ పతాకం ఎగురవేశారు. పడమర ప్రాతకోటలోని జెడ్పీపాఠశాలలో పాఠశాల పేరెన్స్‌కమిటీ ఛైర్మెన్ మిద్దె బాబు, అలియాస్ టైగర్ బాబు జాతీయ పతాకం ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పాఠశాల పేరెన్స్ కమిటీ ఛైర్మెన్ ఎస్ఎండి హనీఫ్, స్పెషల్ స్కూల్‌లో పేరెన్స్‌కమిటీ ఛైర్మెన్ అడ్డాకుల అశోక్, బీరవోలు ప్రాథమిక పాఠశాలలో పాఠశాల పేరెన్స్‌కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటిసి బిమ్మె బిచ్చన్న జాతీయ పతాకం ఎగుర వేశారు. నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల, సచివాలయం -1, సచివాలయం -2లో సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి జాతీయ పతాకం ఎగురవేశారు. కొత్త ముచ్చుమర్రి సచివాలయం, కె.ముచ్చుమర్రి, ఎల్లాల ప్రాథమిక పాఠశాలలలో సర్పంచ్ కాటం రాథమ్మ జాతీయ పతాకం ఎగురవేశారు. నాయకులు కాటం రామేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పాత ముచ్చుమర్రిలో సర్పంచ్ ఆంజనేయులు, సంకిరేణిపల్లె సచివాలయం, వనములపాడు, సంకిరేణిపల్లె ప్రాథమిక పాఠశాలలో సర్పర్ యర్రం ప్రభాకరెడ్డి జాతీయ పతాకం ఎగురవేశారు. లక్ష్మాపురం సచివాలయం, ఉర్ధుపాఠశాలలో సర్పంచ్ సిరిగి సుజాత జాతీయ పతాకం ఎగురవేశారు. గణపురం సచివాలయంలో సర్పంచ్ పర్వతరెడ్డిగారి ప్రతాపరెడ్డి జాయతీ పతాకం ఎగురవేశారు. 79వ స్వాతంత్య దినోత్సవం వేడుకల్లో ఆయా గ్రామాలలో ని పాఠశాలలలో హెచ్ఎంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల త్యాగఫలం స్వాతంత్ర్యం



**జూపాడుబంగ్లా, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎందరో త్యాగధనుల త్యాగఫలంతో స్వాతంత్ర్యం వచ్చిందని తహశీల్ధార్ చంద్రశేఖర్‌నాయక్ అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి సువర్ణమ్మ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ప్రాదజమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గంగాధర్ , పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐ సంజీవుడు ,అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి,80 బనూ ్నరు సొసైటీలో సీఈఒ చంద్రశేఖర గౌడ్, ఎస్‌సి బాలికల హాస్టల్‌లో వార్డెన్ ఉమాదేవిలు జెండాను ఎగురవేశారు. అదే విధంగా వ్యవసాయ కార్యలయంలో ఏఒ క ృష్ణారెడ్డి, కస్తూరిబా పాఠశాలలో ఎస్ఒ యశోధ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఒ మద్దిలేట్టి, వెలుగు కార్యాలయంలో ఏపిఎం అంబమ్మలు జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంలు, గ్రామపంచాయితీ కార్యాలయాలల్లో సర్పంచ్‌లు మువ్వెన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్లు సత్యదీప్, నాగన్న,డిప్యూటీ ఎంపిడిఒ సుజాత, సూపరిన్‌డెంట్ మధుసూధన్ రావు, సీనియర్ అసిస్టెంట్ మద్దమ్మ, ఆర్ఐ సరళ, విఆర్ఓలు మౌలాభాష,ఈశ్వరయ్య,సాయిబాబ,చంద్రశేఖర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మిడుతూరు,ఆగస్టు 15,ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఓబులేషు, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనువాసులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో దశరత రామయ్య, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్. తిరుపతి, ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయితిమ్మయ్య, కస్తూరిభా కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు స్వాతంత్ర దినోత్సవం గురించి వివరించారు.

## వాడవాడలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**నందికొట్కూరు,ఆగస్టు 15,ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సంధర్భంగా వాడవాడలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం మార్కెట్‌యార్డులో నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ బి.శ్రీనువాసులు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో సుబ్రమణ్యంశర్మ, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడిఏ గిరీష్, మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్సై జఫ్రుల్లా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రఘురామాచార్యులు,బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్, అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో జెండాను ఎగురవేశారు. అలాగే శ్రీనవంది పాఠశాలలో కరస్పాండెంట్ బి.శ్రీధర్, నంది జూనియర కళాశాలలో ప్రిన్సిపల్ బి.శ్రీకాంత్, స్కాలర్స్ హైస్కూలులో డైరెక్టర్ కాళ్ళూరి ప్రసాద్, విజయవాణి హైస్కూల్ నందు యాజామాన్యం, పటేల్ సెంటర్‌లో బిజెపి నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి, గూడూరు రవికుమార్‌రెడ్డి, డా.బి.ఆర్.అంబేద్కర్‌సెంటర్ మాలమహానాడు నాయకులు, వివిధ గ్రామాలలో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పత్తికొండ,ఆగస్టు 15,ప్రభాతవార్త:** స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణ కార్యదర్శి ఎం.రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య పాల్గొని జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ స్వాతంత్ర కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించిన ఉద్యకారులు అతి చిన్న వయస్సు గల భగతత్ సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్ లాంటి ఎందరో విప్లవకారులు పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం. అలాగే ఎతో మంది భారతీయులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ వారి చెరసాలలో చిత్ర హింసలకు బలై ఉద్యమరూపాలలో తీసుకు వచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రమని ఈ సందర్భంగా మన మహనీయుల త్యాగాలను స్మరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భీమలింగప్ప, కారుమంచి, రాజాసాహెబ్, ఆర్.గురువాస్, కృష్ణయ్య, కారన్న, సురేంద్రకుమార్,కాశీం, ఖాన్ పాల్గొన్నారు.

## త్యాగాల ఫలితంగా సిద్దించిన స్వరాజ్యాన్ని సురాజ్యంగా మలుచుకోవాలి

**- వర్శిటీ వైస్ ఛాన్సులర్ ఆరాచ్య వి వెంకట బసవరావు**




**కర్నూలు విద్య, ఆగస్టు 15, ప్రభాతవార్త:** త్యాగాల ఫలితంగా సిద్దించిన స్వరాజ్యాన్ని సురాజ్యంగా మలచుకోవాల్సిన అవసరముందని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు పిలుపునిచ్చారు. వర్శిటి ఓపెన్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఆచార్య బసవరావు తన సందేశమిచ్చారు. భగత్‌సింగ్ నుండి మహాత్మగాంధీ వరకు ఎందరో మహాత్ములు వివిధ మార్గాల్లో పోరాటాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్దించిందన్నారు. స్వాతంత్ర్యం సిద్దించిన తరువాత రాజ్యాంగాన్ని రూపుపొందించుకోవడంతో పాటు రక్షణరంగాన్ని పటిష్టపరచుకున్నామన్నారు. అపరేషన్ సింధూర్‌లో విజయం మన స్వాలంబనకు ఆత్మభిమానానికి ప్రతీకంగా నిలుస్తుందన్నారు. ఈవేడుకల్లో వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్.టి.కె నాయక్, రిజిష్టర్ డాక్టర్ డి.విజయకుమార్ నాయుడు, వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.వి.కృషా ్ణరెడ్డి, సి.డి.సి డీన్ ఆచార్య పి.వి సుందరానంద్, రీసర్చ్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య సి.విశ్వనాథ్‌రెడ్డి, డీన్ ఆఫ్ అకాడమి అఫైర్స్ ఆచార్య ఆర్ భరత్‌కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఎస్ వెంకటేశ్వర్లుతో పాటు వివిధ విభాగల అధ్యాపకులు, బోధనేతర సిబ ్బంది, విద్యార్థిని విద్యార్థులు పరిశోధకులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య ముఖ్యం



**తుగ్గలి,ఆగష్టు 15,ప్రభాతవార్త:** నేటి సమాజంలో విలువలతో కూడిన విద్య చాల ముఖ్యమని విద్యాకమిటీ మాజీ ఛైర్మన్ గుంత రఘు తెలిపారు. శుకవారం మండల పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. గత విద్యా సంవత్సరం పదవ తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. ప్రథమ బహుమతి శిల్ప, రెండవ బహుమతి మురళీనాయక్, మూడవ బహుమతి శివశంకర్‌నాయక్ లకు నగదును అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థుల చదువుకు పేదరికం ఎప్పటికి అడ్డుకాదని, తాను అంధిస్తున్న నగదు ప్రోత్సాహకం విద్యార్థులలో ఆత్మ విశ్వాసం నింపుతూ భవిషత్తులో తాము ఇంకా బాగా చదువుతకోవాలనే కృషి పెరుగుతుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రోత్సాక బహుమతులు ఇస్తూన్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వెంకటలక్ష్మి, సర్పంచ్ ఓబులేసు,విద్యా కమిటీ ఛైర్మన్ రవి, బాలన్న, బలరాముడు, తెరప్ప,ఉపాధ్యాయులు రాంమోహాన్, రవికిషోర్, నెల్లూరప్ప, పిఆర్పీ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కర్నూలు విద్య, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత ్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక మాదవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు నిర్వహించారు. వేడుకలకు పాఠశాల ఏజిఎం అన్వర్‌బాష ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జెండా పతాకావిష్కరణ చేసి జాతీయ జెండాకు గౌరవవందనం గావించిన అనంతరం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తుల గురించి విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్, చంద్రశేఖర్ అజాద్, మహాత్మగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద ్కర్, సర్ధార్ వల్లభాయ్ పటేల్, ఝాన్సీలక్ష్మీబాయి, జవహార్‌లాల్ నెహ్రు వేషధారణ అందరిని అకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధ, ఉపాధ్యాయులు, తల్లిద ండ్రులు పాల్గొన్నారు.

## పట్టణ ఎస్ఐ జయప్పకు ఉత్తమ సేవా అవార్డు



**ఆళ్లగడ్డ, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణ ఎస్ఐ జయప్ప తమపోలీస్ స్టేషన్ పరిధిలోని యాక్సిండెంట్ కేసులో అలాగే దొంగతనం కేసులో ప్రతిభ కనబరిచినందుకు స్వాతంత్ర్య దినోత ్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా పిఎస్‌సి అండ్ కెవిఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఆగష్టు 15 79వ స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకల సందర ్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలు జిల్లా వ్యాప్తంగా తమ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో కేసులను చేధించుటలో ప్రతిభ కనబరిచిన అధికారులకు పోలీసులకు రివార్డులు అందించారు. అందులో భాగంగానే ఆళ్లగడ్డ పట్టణ ఎస్ఐ జయప్ప ఆళ్లగడ్డ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాక్సిడెంట్ కేసుల్లో, దొంగతనం కేసుల్లో ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతులమీదుగా అందుకున్నారు.

## మైపర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కర్నూలు విద్య, ఆగస్టు 15, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు మైపర్ ఫార్మసీ కళాశాల యందు శుక్రవారం స్వాతం త్ర్య దినోత ్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ జాతీయ జెండాను అవిష్కరించి తన సందేశాన్ని తెలియజేశారు.వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని, ప్రతిఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వహించినచో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అకాడమిక్ డీన్ డాక్టర్ స్టెల్లా సతీష్ మాట్లాడుతూ ప్రతివిద్యార్థి అభివృద్ధి చెందుతూ దేశం దానితో పాటు అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పిరమిడ్స్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కోదాడ మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డా.రాజ్‌కుమార్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తహాసిల్దార్ రామేశ్వరరెడ్డి కి ఉత్తమ అవార్డు



**ఆస్పరి,ఆగష్టు 15,ప్రభాతవార్త :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురష్కారించుకొని జిల్లా కేంద్రంలో రాష్ట్ర పరిశ్రమల వాణిజ్య శాఖ మంత్రి టీ.జి..భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా చేతుల మీదుగా శుక్రవారం జిల్లా ఉత్తమ తహాసిల్దార్‌గా రామేశ్వరరెడ్డి అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు. తహాసిల్దార్‌కు ఉత్తమ అవార్డు రావడంతో రెవెన్యూ కార్యాలయం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటి తహాసిల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన రామేశ్వర్‌రెడ్డి ఇక్కడ పనిచేస్తున్న తహాసిల్దార్ బదిలిపై వెళ్ళడంతో ఆయన పూర్తి భాధ్యతలు నిర్వహిస్తున్నారు.భూ సర్వే విషయంలో సర్వేర్లకు,వీఆర్వోలకుఇతర సిబ్బందికి సలహాలు సూచనలు ఇస్తూ సర్వే విజయవంత అయ్యేందుకు కృషి చేశారు. పాత బడిన రెవెన్యూ కార్యాలలయంంలో సౌకర్యాలు లేక సిబ్బంది ఇబ్బందులు పడుతుండాన్ని గమనించి వాస్తు అణుగుణంగా మరమ్మతులు చేయించారు. ఈ నేపథ్యంలో ఉత్తమ సేవలకు గాను అవార్డు దక్కింది. అలాగే నగరూరు గ్రామ సచివాలయంలో గ్రామ సర్వేయర్ నాగేష్‌కు ఉత్తమ జిల్లా సర్వేయర్‌గా మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గోనెగండ్ల ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఆయా శాఖల అధికారలు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ టి.నసూరుద్దిన్, ఇన్‌చార్జి ఎంపీడీవో ఆనంతశయన, తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్ధార్ రాజేశ్వరి,ఏవో కార్యాలయం ఎదుగ ఎవో హేమలత,పోలీస్‌స్టేషన్ నందు సీఐ విజయభాస్కర్,హెచ్ కైరవాడి పశువైద్యుశాలలో నిర్మలదేవి,ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర వైద్యురాలు రంగా రవళి,ఆయూష్ యూనాని వైద్యులు ఖాద్రీ,గోనెగండ్ల మేజర్ పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ సర్పంచి పి.హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్,పంచాయతీ కార్యదర్శి సతీష్,ఎల్లెల్సీ కార్యాలయం నందు ఏఈ, విద్యుత్ సబ్‌స్టేషన్ నందు ఏఈ సుధాకర్,ప్రభుత్వ పాఠశాలో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, శ్రీరామ స్కూల్ నందు సుబ్రహ్మణేశ్వరరావు, గాజులదిన్నె ప్రాజెక్టు నందు ఏఈ మహమ్మద్ అలీ, ఏపీ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపల్ షాహిన పర్వీన్, స్కూల్ ఛైర్మన్ గౌస్ జాతీయ జెండాను ఆవిష్క రించారు. తహశీల్ధార్ రాజేశ్వరి, ఎంపీడీవో ఆనంతశయన, సిఐ విజయభాస్కర్ మాట్లాడుతూ భారతీయ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. ఎపీవో మహమ్మద్‌బాషా, మండల యూత్ అధ్యక్షుడు టి.బందెనవాజ్, అధికారులు, నాయకులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేప రేపలాడిన మువ్వన్నెల జెండా



**కోవెలకుంట్ల, ఆగష్టు 15, ప్రభాతవార్త:** 79వ సంవత్స స్వాతంత్రవేడుకలు కోవెలకుంట్ల మండలంలోని వాడవాడ ప్రభుత్వం ప్రవేటు సంస్థల కార్యాలయాలు గ్రామాల్లోని సచివాలయాలు, గ్రామ పంచాయితీ కార్యాలయాలపై మువ్వన్నెల జెండా రేప రేపలాడింది.అందులో బాగంగా కోవెలకుంట్ల మేజరు పంచాయితీ కార్యాలయంలో సర్పంచు మెట్ల సరళ, ఎస్సి బాలికల వసతి గృహమునందు వార్డన్ వనజాక్షి, జూనియర్ కాలేజి హస్టల్ నందు వార్డన్ విజయ లక్షి, అర్‌డబ్ల్యుయస్ కార్యాలయం నందు సాయికుమారు రాజు, సర్కిల్ కార్యాలయం నందు సిఐ హనుమంతు నాయక్, స్టేషన్ నందు యస్ఐ మల్లికార్జునరెడ్డి, ఎక్రైజ్ స్టేషన్ నందు సిఐ టర్కి బాష, మండల పరిషత్ కార్యాలయం నందు యంపిపి భీమిరెడ్డి రమాదేవి, రెవెన్యు కార్యాలయం నందు తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి,వ్యవసాయ కార్యాలయం నందు ఎడిఎ సుదాకరు, అర్‌అండ్‌బి నందు డిఈఈ ,సబ్ రిజిష్టారు కార్యాలయంలో సబ్‌రిజ్టారు, రీడింగు రూం నందు బివిప్రసాదారెడ్డి, ప్రభుత్వం అసుపత్రి నందు డాక్టరు చంద్రశేఖరరెడ్డి, టౌన్ బ్యాంకు నందు ఛైర్మన్ సముద్రాల శ్రీనివాసరావు, ప్రగతిపబ్లిక్ స్కూలు నందు కరస్పాడెంటన యస్ఎగఫూర్, చిదానంద నందు కరస్పాండెంట్ గురుస్వామి, అదర్శ నందు కరస్పాడెంట్ శ్రీనివాసయాదవ్, యస్‌అర్ కాలేజిలో కరస్పండెంట్ ,శంఖరెడ్డి, సప్తగిరి పాటశాల యందు కరస్పాండెంట, నాగేశ్వరరెడ్డి, జూనియర్ సివిల్‌కోర్టు నందు జడ్జిశ్రీనివాసహైస్కూలు నందు కరస్పాండెంట్ భూపాల్ రెడ్డి, వల్లంనాడులో సర్పంచు జగదీశ్వరరెడ్డి, పెద్దకొపెర్లలో సర్పంచు చెదుల్ల వెంకటేశ్వరరెడ్డి, బిజినవేమల్లో ఉపసర్పంచు బీమిరెడ్డి ప్రతాపరెడ్డి, చిన్నకొపెర్లలోసర్పంచు రఘునాదరెడ్డి, లింగాలలో సర్పంచు అమదాలల్లో సర్పంచు మద్దిలేటి, వెలగటూరులో సర్పంచు యల్‌వి.సుదాకరరెడ్డి, వెలుగు కార్యాలయంలో ఎపియం చంద్రశేఖరు,అర్టిసి బస్టాండునందు డియం నాగరాజు, అయా బ్యాంకుల యందు మేనేజర్లురేవనూరుపోలీసు స్టేషన్ నందు యస్ఐ భూపాల్, ప్రభుత్వం హైస్కూలునందు ప్రదానోపాద్యాయులు రాజయ్య ,వికాస్ స్కూలు నందు కరస్పాండెంట్ వినోద్‌మార్కెట్ యార్డు నందు సెక్రటరీ నారాయణస్వామి, మువ్వన్నెల జెండాను అవిస్కరించారు.

## స్త్రీశక్తి ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగంచేసుకోండి



**కోవెలకుంట్ల, ఆగష్టు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఏర్పాటు చేస్తున్న స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణామును మహిళలు సద్వినియోగము చేసుకోవాలని తహశీలుదారు ప్రవీన్‌కుమారరెడ్డి కోరారు. రాష్ట్ర వ్యప్తంగా శుక్రవారము మహిళల కోసం స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణమును రాష్ట్ర ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంబించి ఉండవల్లి నుండి విజయవాడ వరకు బస్సుల్లో మహిళతో పాటు ప్రయాణించారు. అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలో ఉన్నఅర్టిసి డిపోలో కలెక్టరు అదేశాల మేరకు తహశీలుదారు ప్రవీన్‌కుమారరెడ్డి లాంచనంగా ప్రారంబించారు. అయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత బస్సు పథకాన్ని సద్వినియోగము చేసుకోవాలని కోరారు. డియం నాగరాజు, వల్లంపాడు సర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**పాములపాడు రూరల్, ఆగష్టు 15, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుభద్రమ్మ జాతీయ జెండాను అవిష్కరించారు. ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీడిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ సరోజి వర్జినియా జాతీయ జెండాను అవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సురేష్‌బాబు అవిష్కరించారు. వివిధ గ్రామాల్లోని అయా సచివాలయాల్లో సర్పంచ్‌లు అవుల జయసుధ, కోట్ల చంద్రారెడ్డి, నాయిని సావిత్రమ్మ, వరప్రసాద్, మాణిక్యమ్మ, మేకల భాగ్యమ్మ, బాల మల్లేశ్వర్‌రెడ్డి, రామస్వామి, లత, అత్తరున్నిసా బీ, మంగమ్మబాయి, చింతల నారాయణ సచివాలయాల్లో జెండాను అవిస్కరించారు. మద్దూరు సింగిల్ విండో సొసైటిలో ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి అవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని జడ్పీ హైస్కూల్స్, మండల ప్రాథమిక పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్‌లు జెండాను అవిష్కరించి స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకున్నారు.

## చాగలమర్రిలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**చాగలమర్రి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వీరభద్రుడు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తులసమ్మ, ఈఓ తారకేశ్వరి, స్థానికపోలీస్‌స్టేషన్, తహశీల్దారు కార్యాలయంలో విజయకుమార్, జిల్లాపరిషత్, బాలుర, బాలికల ఉన్నతపాఠశాల, ముత్యాలపాడు సమీపంలోని బర్ట్స్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సింధూర, పాల్‌రాజారావు, చైతన్యభారతీ, మల్లికార్జున,రాఘవేంద్ర, సుదర్శన్‌రెడ్డి, బ్రిలియంట్ పబ్లిక్‌స్కూల్‌లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్ బాష, వ్యవసాయ కార్యాలయంలో ఎఇ రంగనేతాజీ, జాతీయ జెండాను ఎగురువేసి జెండావందనం నిర్వహించారు. వివిధ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**రుద్రవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మండలపరిధిలోని 41 గ్రామాల్లో ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను నిర్వహించారు. శుక్రవారం మండలకేంద్రంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, తహశీల్దారు కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, అటవీకార్యాలయం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పోలీస్‌స్టేషన్, గ్రంథాలయం, సచివాలయం, పశువైద్యశాలలో జాతీయ మువ్వన్నెల జెండాను అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఎగురవేశారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్తినీ విద్యార్థుళకు నాయకులు, ప్రజాప్రతినిధులు బహుమతులను అందజేశారు. మండలకేంద్రమైన జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గతంలో లాగే ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 2001‘ 2002 పూర్వపు విద్యార్థులు నగదు రూపంగా బహుమతులు అందజేశారు. వేడుకల్లో పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాలల ఛైర్మన్లు, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను గురించి వివరించారు. అఆయా పాఠశాలల్లో సాంసృృతిక కార్యక్రమాలు చూపరులను అలరింపజేశాయి. ఈ వేడుకల్లో ప్రవైట్ పాఠశాల అయిన చైతన్యపబ్లిక్ స్కూల్‌న విద్యార్థులతో ఎంఇఓలు వీరరాఘవయ్య, లక్ష్మీలు తిరంగా ర్యాలీ నిర్వహిచారు.

## ప్రోత్సాహక బహుమతి ప్రదానం



**చాగలమర్రి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని శ్రీవాసవీ జూనియర్ కళాశాలో ఇంటర్‌లో టాపరుగా నిలచిన విద్యార్థికి శుక్రవారం ప్రోత్సాహక బహుమతిని అందించి నట్లు వాసవీ విద్యాసమాజం గౌరవ అధ్యక్షులు మురికివేణుగోపాల్, కరస్పాండెంట్ రమణగుప్తలు తెలిపారు. ఈ సంద్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మహేశ్వరరెడ్డి కుమార్తె ప్రతిమ జ్ఞాపకార్థం ఇటీవల వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో కళాశాల టాపర్‌గా నిలిచిన తేజేశ్వర్‌కు, చంద్రశేఖరరెడ్డిని రూ.5వేల నగదును అందజేస్తారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు వాసవీసమాజం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కళాశాల కరస్పాండెంట్ రఘురాం, కార్యదర్శి సాగర్, పుల్లారెడ్డి, శేషయ్య, సుబ్రమణ్యం, గుప్త, ప్రతాప్, చాణిక్య, విశ్రాత అధ్యాపకులు భగవాన్, శివరామిరెడ్డి, పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కిషోర్‌కు ఉత్తమసేవా పురస్కారం

**ఆళ్లగడ్డ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిషోర్ సేవలకు గాను 79వ స్వాతంత్ర్య దినోత ్సవం సందర ్భంగా ఉత్తమసేవా పురస్కారం లభించింది. శుక్రవారం నంద్యాల పేరెడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా చేతుల మీదుగా ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిషోర్ రివార్డును అందుకున్నారు.

**డాక్యుమెంటు పోయినది**

డాక్యుమెంట్ నెంబరు 1444/2008 హనుమంతు గుండం (గ్రామము) (ఎర్రగుడి మజారా), కొలిమిగుండ్ల (మండలం), నంద్యాల జిల్లా.

పేరు : తప్పెట బెంజిమెన్ S/o ద్యావదానం.
సెల్ నెంబర్ 9701090597

# అత్యంత భక్తిశ్రద్ధలతో.. ఉత్సవాలు నిర్వహించాలి

**: కమిటీ నిర్మాణానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ మలుచుకోవాలి**

**: మట్టి విగ్రహాలతో ఆరోగ్యవంతమైన వాతావరణం**



**బనగానపల్లె రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
అత్యంత భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని బనగానపల్లె నియోజకవర్గం లోని అన్ని మతాలవారు ప్రశాంతంగా వారి వారి పండుగలను నిర్వహించుకోవడం జరుగుతుందని శాంతికి బనగానపల్లె నిదర్శనమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉత్సవా కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డి ల ఆధ్వర్యంలో ఉత్సవా కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు అధికారులు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఏదైనా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తే అన్ని విజయాలే చేకూరుతాయన్నారు. ముందుగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఉత్సవ కమిటీ సభ్యులు టంగుటూరి శీనయ్య, మల్లారెడ్డి లు ఘన స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వంగల పరమేశ్వర్ రెడ్డి, బండి మోహేశ్వర్ రెడ్డి, పారిశ్రామికవేత్త అమర్నాథ్ రెడ్డి, మదన భూపాల్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, శరత్ బాబు, వంకదారపు ప్రసాద్, సీఐ లు ప్రవీణ్ కుమార్, మంజునాథరెడ్డి, ఎస్ఐలు దుగ్గిరెడ్డి, నందివర్గం ఎస్సై బిటి వెంకటసుబ్బయ్య, లాయర్ నాగేంద్రారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, టీచర్ నాగరాజు, కోడి నాగేష్ బాబు, ఎంపీడీవో రాధికా రెడ్డి, తహసిల్దార్ బత్తుల నారాయణరెడ్డి, వీఆర్వో సురేంద్ర, ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ సాయికృష్ణ,పంచాయతీరాజ్ అధికారులు, ఆర్డిఓ నరసింహులు, మైనర్ ఇరిగేషన్ రామ్మోహన్ రెడ్డి,శివ క్రిష్ణ యాదవ్ యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌గా బలంబై నజీర్‌అహ్మద్

**: మైనార్టీలకు ఎన్‌డిఏ ప్రభుత్వంలో పెద్దపీఠ**

**: రైతులకు అండగా నిలిచే విధంగా మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌గా పదవి**

**: పార్టీ జెండా మోసిన ప్రతి నాయకుడికి నామినేటేడ్ పదవులో అవకాశం**



**ఆత్మకూరు, ఆగష్టు15, ప్రభాతవార్త:**
శ్రీశైలం నియోజకవర్గంలో పార్టీ జెండా మోసిన ప్రతి నాయకుడికి గుర్తు పెట్టుకుంటాను అని చెప్పిన మాటలు నేడు నిజం చేస్తూ ప్రజలో ఆదరాభిమానాలు పొందుతూ ప్రజా శ్రేయోస్సు కోసం నిరంతరం పాటు పడుతూ మైనార్టీలకు ఎన్‌డిఏ ప్రభుత్వంలో పెద్దపీఠ వేస్తూ నమ్ముకున్న వారికి నామినేటేడ్ పదవుల్లో అవకాశాలు కల్పిస్తున్న శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి వెంటా నడిచిన మైనార్టీ సీనియర్ నాయకుడు ఆత్మకూరు పట్టణానికి చెందిన బలంబై గారి నజీర్‌అహ్మద్‌కు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించడంపై మైనార్టీ సోదరులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడిని గుర్తు పెట్టుకోని వివిద శాఖలో నామినేటేడ్ పదవులు అవకాశాలు కల్పిస్తూ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగిస్తున్నారు. గతంలో ఆత్మకూరు పట్టణంలో ఈ కుటుంబంలో వార్డు మెంబరుగా నజీర్‌అహ్మద్ తండ్రి సేవలు అందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం పట్టణంలో మైనార్టీలందరికి చైతన్యం చేస్తూ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అడుగు జాడలో నడుస్తున్న సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు రాజకీయంగా నామినేటేడ్ పదవులు ఇవ్వడంపై పట్టణంలో మైనార్టీ సోదరులు వివిద సామాజిక వర్గాల ప్రజలు హర్శం వ్యక్తం చేస్తున్నారు.

# తహసీల్దార్ కు ఉత్తమ సేవా అవార్డు





**ప్యాపిలి ఆగస్టు15ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి హాజరై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఉత్తమ సేవలను అందించినందుకు గాను తాహసిల్దార్ భారతి, పంచాయతీ సెక్రెటరీ శివకుమార్ గౌడ్, కానిస్టేబుల్ దశరథ, పిఆర్.పల్లె సర్వేయర్ మధుబాబులు ఉత్తమ సేవా అవార్డు, ప్రశంసా పత్రాలను మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి, కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా అందుకున్నారు. అదే విధంగా కలచట్ల ఎనర్జీ అసిస్టెంట్ మధు శేఖర్ మంత్రి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును తీసుకున్నారు.ప్రజలకు విశిష్ట సేవలను అందించిన వారికి అతి ఉత్కృష్ట సేవా పతకాలను అందిస్తారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కానిస్టేబుల్ దశరథకు అత్యుత్తమ సేవా పతకాన్ని మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి అందించారు. ఉత్తమ సేవా పతకాలను అందుకున్న ఉద్యోగులను మండల ప్రజలు అభినందించారు...

# విధుల్లో అంకితభావం కనబరిచిన అధికారులకు ఉత్తమ అవార్డు



**బనగానపల్లె, ఆగష్టు 15, ప్రభాతవార్తః**
స్వాతంత్ర్య దినోత్సవం సందర ్భంగా విధుల్లో అంకితభావం కనబరిచిన పలువురు అధికారులకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి జనార ్ధన్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందజేశారు. ఇందులో బనగానపల్లె గ్రామ పంచాయితీ ఈవో భూమిరెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డి, బనగానపల్లె అర్బన్ సిఐ ప్రవీణ్‌కుమార్, నందవరం శ్రీచౌడేశ్వరీమాత ఆలయ కార ్య నిర్వాహణ అధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి, పోలీస్‌స్పెషల్ బ్రాంచిలో పనిచేస్తున మల్లిఖార్జునలు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఈసందర ్భంగా మంత్రి, కలెక్టర్, జిల్లా ఎస్పీలు విధుల్లో కనబరిచిన అంకితభావాన్ని కొనసాగించాలని వారికి సూచించారు.

# కోర్టు ఆవరణంలో జెండా ఎగురవేసిన జిల్లా అదనపు జడ్జి



**నందికొట్కూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త:**
పట్టణంలోని కోర్టు ఆవరణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 4వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి లీలావతి జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు మహాత్మగాంధీ, సుభాష్ చంద్రబోస్, డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు నివాళీలు అర్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి..శరభయ్య, ఉపాధ్యాక్షుడు కె.వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు,కోర్టు సిబ్బంది, టౌన్ ఎస్సై చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ప్రశంసా పత్రం అందుకున్న హాలహర్వి సర్పంచ్

**– ప్రశంసతో మరింత బాధ్యత పెరిగింది : సర్పంచ్ మల్లికార్జున**



**హాలహర్వి, ఆగస్టు15, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన హాల హర్వి సర్పంచ్ మల్లి కార్జునకు ఢిల్లీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానం వచ్చింది. శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున ప్రశంసా పత్రం అందుకున్నారు. హాలహర్వి సర్పంచ్‌గా చేసిన అభివృద్ధిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం సర్పంచ్ మల్లికార్జునకు ప్రశంసా పత్రం అందించి సన్మానించింది. ప్రశంసా పత్రం అందుకోవడం హర్షించదగ్గ విషయమని ప్రజలు కొనియాడారు. ప్రశంసా పత్రం అందుకున్న సర్పంచ్‌ను అధికారులు, గ్రామప్రజలు అభినందించారు. ఈ సందర ్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రశంసతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని, గ్రామాభివృద్ధికి పాటు పడతానని ఆయన తెలిపారు.

# ఎందరోత్యాగధనుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం సిద్దించింది - ఎంఎల్ఏ



**పగిడ్యాల, ఆగస్టు 15,ప్రభాతవార్త :**
ఎందరో త్యాగధనుల త్యాగఫలితమే స్వాతంత్ర్య సిద్దించిందనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిధిగా ఎంఎల్ఏ గిత్త జయసూర్య పాల్గొన్నారు. ముందుగా ఎంఎల్ఏకు గురుకులం బాలికలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట రమణమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఏ గిత్త జయసూర్య మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులను ఈదేశం నుండి వెళ్లగొట్టడానికి స్వాతంత్ర్య సంగ్రామంలో ఎంతోమంది భారతమాత సంకెళ్లను తృంచడానికి తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించినందన దేశానికి స్వాతంత్ర్య సిద్దించిందన్నారు. ఈ గురుకులం 18-11-2022 ప్రారంభించిన నాటినుండి 2009లో ఈ నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కావడం జరిగిందన్నారు. అనాటి నుండి ఏఒక్క ఎంఎల్ఏ ఈ గురుకులం ను సందర్శించిన దాఖలాలులేవన్నారు. తాను తప్పనిసరిగా ఆగస్టు 15వతేదీన రావాలని తలంచి బడుగుబలహీన వర్గాల విద్యార్థినీలు ఉన్నారనీ వచ్చానన్నారు. 2025-26 సంవత్సరంలో 565 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థినీకి ఎంతమందికైనా రూ. 10,000లు చొప్పున నగదు బహుమతిని అందజేస్తాననీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య ప్రకటించడంతో విద్యార్థినీలు హర్షధ్వానాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీదేవి, తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, పగిడ్యాల సింగిల్ విండో చైర్మెన్ బొగ్గుల దామోదరరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరెడ్డి,టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, ఒగిలిశ్రీనివాసులు, లక్ష్మాపురం ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, మద్దిలేటిగౌడు, సిఎం షమీన్, భూషిగౌడు, పగడం శేఖర్, గురుకులం అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవం

**: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ ఇంచార్జ్ ఆది గుడిసె కృష్ణమ్మ.**



**ఆదోని రూరల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**
భారతదేశం 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. 2025లో జరుపుకునే ఈ వేడుక 79వ స్వాతంత్ర్య దినోత్సవం అవుతుంది. ఈ రోజు భారత ప్రజలకు ఒక గౌరవదినం. దేశం స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకుంటూ, వారి త్యాగాలు మరియు పోరాటాలను గుర్తుచేసుకునే రోజు ఇది. స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యత అనే విలువలను గుర్తుచేస్తుంది. మనం స్వతంత్ర భారత పౌరులుగా బాధ్యతలు, హక్కులు రెండింటినీ గుర్తుంచుకోవాల్సిన రోజు ఇది. నూతన సాంకేతికత, ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలలో దేశాన్ని ముందుకు నడిపించాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఆదోని నియోజకవర్గంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మరియు ఆదోని మాజీ టిడిపి ఇన్చార్జి గుడిసె ఆది కృష్ణమ్మ నివాసంలో జెండా ఆవిష్కరణ జరిగింది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో మహానుభావులు ఫలితంగానే మనం స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మురళి, ఎక్స్ కౌన్సిలర్ మారుతి, కల్లుబావి మల్లి, రాజశేఖర్, అబ్దుల్, మండగిరి బాబురావు, కపటి మహాదేవ్, విజయ్ వీరేష్ భరత్ సుధాకర్ నాగరాజ్ పాడేగల్ల్ ఎల్లప్ప దేవేంద్ర పెద్ద చిట్టి, చిన్న చిట్టి, బసవరాజ్, ఈరన్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కోడుమూరులోన ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోడుమూరు,ఆగష్టు 15, ప్రభాతవార్త ః**
రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీశక్తి పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వ అమలుపర్చే సూపర్ సిక్స్‌లో భాగంగా తలపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని శుక్రవారం కోడుమూరులో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడ ఉన్న మహిళా ప్రయాణీకులతో మాట్లాడారు. ప్రభుత్వం అందించిన ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు వస్తూన్నామన్నారు. కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేషంగా స్పందన లభిస్తోందన్నారు. అనంతరం ఆర్టీసి బస్సులల్లో మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసేందుకు మహిళలకు ఉచిత ఫ్రీటిక్కెట్‌ను పొందారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,కోడుమూరు తాహశీల్దార్ నాగరాజు,ఆర్.ఐ అశోక్, విఆర్వోలు ఎల్లప్ప,పరమేష్,విఏవో కొండయ్య,స్థానిక టీడీపీ శ్రేణులు గోపాల్ నాయుడు,బడెసాగౌడ్,బలరామ్,డీలర్ క్రిష్ణ,ఇంతియాజ్,చిల్లబండ భాష,మాల మునుస్వామి,శంకర్‌రెడ్డి,బ్రీటీష్ రాముడు,ఎల్లప్ప నాయుడు,మధు,ఎరుకల చెరువు రాముడు,ఎంపిటీసీ సభ్యులు చౌముండేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరువలేము

**: ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**చిప్పగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశ స్వరాజ్యం కోసం కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరువలేమని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిప్పగిరి గ్రామ సచివాలయం ముందు గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు ఆధ్వర్యంలో, జడ్పీహెచ్ స్కూల్ ముందు హెచ్ఎం లతీఫ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి హాజరై మూడు రంగుల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అమర వీరుల త్యాగాలను మరవలేమన్నారు. వారి త్యాగ ఫలితం ఈరోజు స్వాతంత్రం మనకు దక్కింది అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో, అంబేద్కర్ విగ్రహానికి, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కొక్క నాగరాజు, బుసినే శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, బిజెపి అధ్యక్షుడు ఆరుసార్లగోపాల్, మహానంది, జెసిబి రామాంజనేయులు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ సి.ఐ. సుబ్రమణ్యం ఉత్తమ అవార్డు

**నందికొట్కూరు,ఆగష్టు 15,ప్రభాతవార్త:**
79వ స్వాతంత్ర దినోత్సవం పురష్కారించుకొని తమ విధులలో ఉత్తమ సేవలు అంధించిన నందికొట్కూరు రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా చేతుల మీదుగా సి.ఐ.ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సి.ఐ.కి అవార్డు రావడంతో సిబ్బందితో పలువురు అభినంధనలు తెలిపారు.



# తృటిలో తప్పిన ప్రమాదం



**నందికొట్కూరు, ఆగష్టు 15,ప్రభాతవార్త:**
స్థానిక ఆర్టీసి డిపోకు చెందిన బస్సు మార్కెట్‌యార్డు సమీపంలో గల మై హోమ్ గ్రానైట్ షాపులోకి దూసుకెళ్ళింది. శుక్రవారం బెంగుళూరు నుండి నందికొట్కూరుకు వస్తున్న బస్సు పట్టణ సమీపంలోకి రాగానే డ్రైవర్ కరీముల్లా అస్వస్థతకు గురి కావడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది. ఆ సమయంలో షాపులో ఎవరు లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సులో వారికి ఏమి కాకుండా బయటపడ్డారు.

# శ్రీశక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు,ఆగష్టు 15,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పతకాలలో బాగంగా శ్రీశక్తి పథకాన్ని (మహిళలకు ఉచిత బస్సు) ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహార్నిషలు కష్టపడుతు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళుతున్నారని ఆయన అండగా మనం నిలవాలని, గత వైసిపి ప్రభుత్వం వలన అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# సీఐ సేవలకు పురస్కారం

**– మంత్రాలయం సీఐకు ప్రశంసా పత్రం అందజేసిన మంత్రి**



**మంత్రాలయం, ఆగస్టు15, ప్రభాతవార్త;**
మంత్రాలయం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా విధులు నిర్వహిస్తున్న పి.రామాంజులుకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం కర్నూలులో మంత్రి టి.జి.భరత్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మంత్రాలయం సర్కిల్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును చేధించిన విషయంలోనూ, హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేసే విషయంలోనూ, శాంతిభద్రతలను అదుపుచేసే విషయంలోనూ, మంత్రాలయంలో వారం రోజులపాటు జరిగిన శ్రీ రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు విశిష్ట సేవలను సీఐ అందించారు. జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సమక్షంలో ప్రశంసా పత్రం అందుకున్నట్లు సీఐ రామాంజులు తెలిపారు.

# ఐ అండ్ పీఆర్ శ్రీకాంత్‌కు అవార్డు



**కర్నూలు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా సమాచార శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శ్రీకాంత్ కు అవార్డు వచ్చింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ భాష లు ఆయనకు అవార్డు అందించారు. ఐ అండ్ పీఆర్ డిపార్ట్మెంట్ కర్నూలు జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో శ్రీకాంత్ జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. ఆయన ప్రభుత్వ కార్యక్రమాల న్యూస్ కవరేజ్ లోను, పాత్రికేయులకు న్యూస్ పంపించడంలోనూ చురుకుగా పనిచేస్తున్నాడు. అందుకుగాను ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ ఆయనను అవార్డుగా ఎంపిక చేశారు. ఆ మేరకు శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయనకు అవార్డు అందించారు. ఆయనతోపాటు రికార్డ్ అసిస్టెంట్.. నబి, ఆఫీస్ సబర్డినేట్.. సోనా బాయ్ లకు అవార్డులు అందించారు.

# ఎందరో వీరుల తెగపలమే మనకు స్వతంత్రం వచ్చింది.



**ఆదోని ఆగస్టు 15 ప్రభాతవార్త :**
ఎందరో వీరుల త్యాగఫలమే మనకు స్వాతంత్రం వచ్చిందని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు అన్నారు. గురువారం ఆదోని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు.

# పోలీస్ సేవలు మెచ్చి ఉత్తమ పురస్కారం

**: పత్తికొండ డిఎస్పి కి ఉత్తమ పురస్కార అవార్డు**



**చిప్పగిరి, ఆగస్టు, 15, ప్రభాతవార్త**
విధుల పట్ల అంకితభావంతో విధులు నిర్వహించే ప్రజలు నచ్చే మెచ్చేవిధంగా విధులు నిర్వహించిన పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్యకు ఉత్తమ పురస్కార అవార్డు లభించడం సంతోషకరమని ప్రజలు హర్షం చేస్తున్నారు. శుక్రవారం కర్నూల్ లో మంత్రి టీజీ భరత్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా డిఎస్పి వెంకటరామయ్య ఉత్తమ పురస్కార అవార్డును అందుకున్నారు. దీంతో ప్రభాతవార్తతో డిఎస్పి మాట్లాడుతూ, పత్తికొండ సబ్ డివిజన్లో వివిధ పండుగలు, కార్యక్రమాలలో విధుల పట్ల పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖ పై ప్రజలకు మరింత నమ్మకాన్ని తీసుకువచ్చారన్నారు. పత్తికొండ డివిజన్లో శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ ముఖ్యదేయంగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ పురస్కార అవార్డు తనకు లభించడం సంతోషకరమన్నారు. పోలీస్ శాఖలో మరింత బాధ్యతతో ప్రజలకు సేవలు చేస్తామన్నారు

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**: ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి పిలుపు మేరకు**



**కర్నూల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**
హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా.. ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేసిన సద్దల మధు కిషోర్ కర్నూలు జిల్లా కార్యదర్శి . ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరడం మనకే కాదు.. మన దేశానికి గర్వకారణం. దేశభక్తిని చాటేలా ప్రజలంతా జాతీయ జెండాను ఎగరవేస్తూ మన దేశ ఐక్యతను చాటి చెప్పాలని దేశభక్తి నినాదాలు చేశారు.